# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 21 జనవరి , 2026 | పేజీలు :08


## అందుబాటులోకి అన్నిరకాల వైద్యసేవలు


వివరాలు మెయిన్‌లో...

# ప్రజాసేవలో 'జూపల్లి'సుడిగాలి పర్యటన

### 48 గంటల్లో 1000 కిలోమీటర్ల మారథాన్..





**ప్రజాపక్షం/నిర్మల్:**రాజకీయాల్లో కొందరి శైలి ప్రత్యేకంగా ఉంటుంది.మరికొందరి వేగం విలక్షణంగా ఉంటుంది.కానీ,రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ రెండింటినీ మేళవించి తనదైన వినూతన రీతిని ఆవిష్కరించారు.పాలనలో ఎప్పుడు వినూత్న రీతిని అనుసరిస్తూ,అలుపెరగని బాటసారిలా ఆయన సాగించిన సుదీర్ఘ పర్యటన ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.కేవలం 48 గంటల కాల వ్యవధిలో సుమారు 1000 కిలోమీటర్ల మేర సాగిన ఈ పయనం,క్షేత్రస్థాయిలో ఆయన పనితీరుకు ఉన్న నిబద్ధతను చాటిచెప్పింది.

**మేడారం నుంచి ఆదిలాబాద్ దాకా..**

ఆదివారం మధ్యాహ్నం భాగ్యనగరం నుంచి ప్రారంభమైన ఈ ప్రస్థానం,అడవి బిడ్డల ఆరాధ్య దైవం మేడారం సమ్మక్కసారలమ్మ గడప వరకు సాగింది.అక్కడ జరిగిన మంత్రివర్గ సమావేశంలో చురుగ్గా పాల్గొన్న ఆయన,సోమవారం వేకువజామునే వనదేవతల ఆశీస్సులు పొంది,అటు నుంచి అటే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు పయనించారు.ఈ సుడిగాలి పర్యటనలో భాగంగా మంచిర్యాల జిల్లా చెన్నూరులో మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.

**ఒకే రోజు నాలుగు జిల్లాలో పర్యటన..**

మంచిర్యాల నుంచి కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ కాగజ్‌నగర్,వాంకిడి ప్రాంతాల మీదుగా సాగిన ఆయన ప్రయాణం రికార్డు స్థాయి వేగంతో కొనసాగింది.వరుస అభివృద్ధి పనులు,శంకుస్థాపనలతో జిల్లా యంత్రాంగాన్ని ఉరుకులు పెట్టించిన ఆయన,అదే జోరులో ఆదిలాబాద్ జిల్లా కేస్లాపూర్ చేరుకుని నాగోబా దేవాలయంలో పూజలు నిర్వహించారు.రాత్రి 11 గంటల సమయంలఅఓ నిర్మల్ ఉత్సవాల వేదికపైకి చేరుకుని,అర్ధరాత్రి వేళ కూడా ప్రజాసమక్షంలో ఉత్సాహంగా గడిపారు.

**కలెక్టరేట్‌లోనేబస...సరికొత్త రికార్డు..**

మంత్రి జూపల్లి తన పర్యటనలో మరో అరుదైన రికార్డును సొంతం చేసుకున్నారు.అర్ధరాత్రి ఒంటి గంటకు నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్(ఐడీఓసీ) భవనంలో బస చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ఇలా ఐడీఓసీ కార్యాలయంలో రెండు సార్లు బస చేసిన ఏకైక మంత్రిగా ఆయన గురింపు పొందారు.మంగళవారం ఉదయం రోడ్డు భద్రతా ఉత్సవాల్లో భాగంగా''అరైవ్ అలైవ్'' కార్యక్రమంలో పాల్గొని అధికారులతో కలిసి పతంగులు ఎగురవేశారు.

**అలుపెరగని అడుగు..అభివృద్ధికి నిలువుటద్దం..!**

వాస్తవానికి ఆసిఫాబాద్ పర్యటనతోనే ముగించుకుని హైదరాబాద్ వెళ్లాల్సి ఉన్నప్పటికీ,ప్రజల కోసం మరిన్ని ప్రాంతాలను సందర్శించాలని ఆయన నిర్ణయించుకున్నారు.48 గంటల కాలం వెయ్యి కిలోమీటర్ల ప్రయాణం..మధ్యలో నాలుగు జిల్లాల పర్యటనవెరసి ఇదొక 'మారథాన్' పర్యటనగా నిలిచిపోయింది.విశ్రాంతిని విస్మరించి ప్రజల కోసం పరుగు తీయడమే తన నైజమని ఈ సుడిగాలి పర్యటన ద్వారా జూపల్లి మరోసారి నిరూపించారు.




## జాతీయ ఓటర్ దినోత్సవం

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**ప్రజాపక్షం/కరీంనగర్:**ఈనెల 25న నిర్వహించనున్న జాతీయ ఓటర్ దినోత్సవం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకల నిర్వహణపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకొని బూత్ స్థాయి పోలింగ్ అధికారులు నూతన ఓటర్లకు ఓటర్ కార్డుల పంపిణీ, వృద్ధ ఓటర్లకు సన్మానం వంటి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. గ్రామం, వార్డు స్థాయిలో ఓటరు ప్రతిజ్ఞ చేయాలని అన్నారు. 25న కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించే జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఓటు హక్కు, ఓటు ప్రాధాన్యత, ఆవశ్యకతపై తదితర అంశాలపై విద్యార్థులకు వ్యాసరచన వంటి పోటీలను నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, అధికారులు పాల్గొన్నారు.

## భక్తుల సౌకర్యార్థం సకల సౌకర్యాలు ఏర్పాటు

### ఎమ్మెల్యే విజయ రమణారావు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** సమ్మక్క సారలమ్మ జాతరకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు వాటిని లేకుండా వారికి సకల సౌకర్యాలు ఏర్పాటు చేయడం పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణారావు అన్నారు.సుల్తానాబాద్ మండలంలోని నీరుకుల్ల శ్రీ రంగనాయక స్వామి ఆలయ ప్రదేశం వద్ద మానేరు తీరంలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను మంగళవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు జాతర కమిటీ చైర్మన్ పొన్నం చంద్రయ్య గౌడ్, ఇతర కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పరిశీలించారు. భక్తులకు వసతి, మంచినీరు, స్నానపు ఘట్టాలు, దేవతల గద్దెల క్యూ లైన్లు పరిశీలించారు. అనంతరం జాతర ప్రదేశం వరకు 1 కోటి రూపాయలతో నిర్మించిన తార రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, నీరుకుల్లా తో పాటు నియోజకవర్గంలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని నారాయణ పూర్, తూరకాలమాద్ది కుంట, కోలానూరు, హనామంతునిపేట, పెద్దరాతపల్లి, మిరజాంపేట,గ్రామాలలో ఏడు చోట్ల రూ.ఒక కోటి చొప్పున తారు రోడ్లు నిర్మించామని తెలిపారు. నీరుకుల్లా సమ్మక్క జాతరకు దాదాపు నాలుగు లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఇందుకోసం అని ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. కోమండ్లపల్లె మీదుగా సుల్తానాబాద్ రాజీవ్ రహదారి వరకు కూడా రోడ్డు నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం చెర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చేర్మెన్ ప్రకాష్ రావు, పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్, బ్లక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నయక దామోదర్ రావు దేవాదాయ శాఖ ఈవో శంకర్, జాతర కమిటీ చైర్మన్ గ్రామ సర్పంచ్ సతీష్ ,దాసరి సతీష్, విజేందర్, పొన్నం చంద్రయ్య,కోటగిరి రమేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నాయిని బ్రాహ్మణ మండలాధ్యక్షుడిగా ఎన్నిక

ప్రజాపక్షం/మల్లాపూర్:మల్లాపూర్ మండల నాయిని బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడిగా వాల్గొండ గ్రామానికి చెందిన జకినపల్లి రాములు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల అధ్యక్షుడు రాములు, ఉపాధ్యక్షు డిగా పెండెం జగదీష్ ప్రధాన కార్యదర్శిగా ముత్యాల నరసయ్య కోశాధికారిగా ప్రమోద్ లతోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకు న్నారు. తమపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్న సంఘ సభ్యులకు రాములు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల న్యాయని బ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులున్నారు.

## మల్లాపూర్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరణ



ప్రజాపక్షం/మల్లా-పూర్:మల్లాపూర్ మండల నూతన ఎస్ఐగా ఏ అనిల్ కుమార్ మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ కోసన రాజు సిసిఎస్ కు బదిలీ కాగా ఇబ్రహీంపట్నం ఎస్సైగా పనిచేస్తున్న అనిల్ కుమార్ మల్లాపూర్ బది లీపై వచ్చారు.

## పంచాయతీ కార్యదర్శుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాపక్షం /మల్లాపూర్ : జిల్లా పంచాయ తీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో రూ పొందించిన 2026 సంవత్సర క్యాలెండర్ ను మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీ డీవో తో కలిసి మండల పంచాయతీ కార్యద ర్శులు మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీకాంత్, పంచా యతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు నారాయణరెడ్డి శ్రీనివాస్ రంజిత్ బాలచం దర్, వినోద్, సురేష్, రవీందర్, రమేష్, శ్రీధర్, విజయ్, వసంత్ ముబిన్, సౌజన్య, సాధన పీర్లోస్, సంతోషిని, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మహిళ సంఘ భవన నిర్మాణానికి భూ విరాళం

ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వేముల కుర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీని యర్ నాయకులు సున్నం సత్యం ఆయన తల్లి సున్నం మల్లమ్మ జ్ఞాపకార్థం 10 లక్షల రూపాయల విలువచేసే ఒక గుంట భూమిని మహిళా సమైక్య సంఘ భవన నిర్మాణానికి స్థలాన్ని భూమిని విరాళంగా అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సంద ర్భంగా సత్యం స్థలానికి సంబంధించిన పత్రాన్ని ఐకెపి ఏ పి ఎం అల్లే శంకర్ ఆధ్వ ర్యంలో మహిళ సంఘ సభ్యురాళ్లకు డాక్యు మెంట్ ను అందజేసినట్లు సున్నం సత్యం తెలిపారు. మహిళ సమైక్య సంఘ భవన నిర్మాణానికి స్థలాన్ని దానం చేసిన సున్నం సత్యంను అధికారులతో పాటు గ్రామస్తులు, పలువురు అభినందించారు.

# రంజాన్ మాసం నిర్వహణకు ఏర్పాట్లు

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్: ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహించుటకు ఏర్పాటు చేయాలని అదనపు కలె క్టర్ డి.వేణు అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలె క్టరేట్ లో రంజాన్ మాసం ఏర్పాట్ల పై ఆర్డిఓ బి.గంగయ్య, సురేష్ లతో కలిసి, కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ప్రశాంతంగా జరుపుకునేందుకు అవసర మైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. రామగుండం మున్సి పల్ కార్పొరేషన్, జిల్లాలోని అన్ని మండలాల్లో , గ్రామీణ ప్రాంతాల్లోనూ మున్సిపాలిటీలలో సైతం అవసరమైన ఏర్పాట్లు కోసం అధికారులకు సూచనలు జారీ చేశామని అన్నారు.హోటళ్లు 24 గంటలు నడిపేందుకు గల అవకాశా లను పరిశీలించి పోలీసు శాఖ సూచనలు అందిస్తుందని అన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం విద్యుత్ సరఫరా మరింత మెరుగ్గా ఉంటుందని అన్నారు. మసీదులకు అవసరమైన మేర త్రాగునీటి సరఫరాను అంది స్తామని అన్నారు. ప్రతి మసీదు దగ్గర పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, ఏదైనా మస్జిద్ దగ్గర త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా సంబంధించి ఏదైనా పనులు ఉంటే వెంటనే తెలియజేయాలని ముఖ్యంగా ఈద్గాలు, కబ్రిస్తాన్లో పిచ్చి మొక్కలు తొలగించాలని పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచాలని అదనపు కలెక్టర్ తెలి పారు.గ్రామ పంచాయతీలలో ఉన్న మస్జిద్ జాబితా తయారు చేసి రెగ్యులర్ గా అక్కడ పారిశుధ్య పనులు జరి గేలా పంచాయతీ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మస్జిద్ వద్ద నిరంతరం విద్యుత్ సరఫరా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ప్రతి మస్జిద్ పరిసరాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవా లని అన్నారు. మస్జిద్ సమీపంలో ఎక్కడైనా దేవాలయాలు ఉంటే అక్కడ ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా సామరస్యంగా ఉండేలా పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు.అనంతరం తెలంగాణ మైనారి టీస్ రెసిడెన్షియల్ పాఠశాలల, కళాశాలలో 2026– 2027 ప్రవేశాల పోస్టర్ ను అదనపు కలెక్టర్ ఆవిష్కరిం చారు. జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్, తహసిల్దార్ రాజ్ కుమార్, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ సన ఫ్రుద్దీన్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి బిఆర్ఎస్ రక్ష

ప్రజాపక్షం/పెద్దపల్లి:రామగుండం ప్రజలందరికీ బీఆర్ ఎస్ పార్టీ రక్ష అని రామగుండం లో బీఆర్ఎస్ పార్టీ మేయర్ గా గెలిస్తేనే ఈ ప్రాంత అభివృద్ధి జరుగుతుందని రామగుండం మాజీ శాసనసభ్యులు బీఆర్ఎస్ పార్టీ పెద్ద పల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. 46 వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కందుకూరి శ్రీని వాస్ బీ.ఆర్.ఎస్ పార్టీ తో పాటు 200 మంది బీ.ఆర్.ఎస్ పార్టీ చేరారు. వారిని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గులాబీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమ యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభయాస్తం కార్డు ఇచ్చి నెల రోజుల్లో హామీలను అమలు చేస్తామని ఓట్లు వేయించుకుని రెండు సంవత్సరాల గడుస్తున్న హామీలను అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులను పెడుతుంది కాంగ్రెస్ పార్టీ అన్నారు. వృద్ధులకు నాలుగు వేలు పెన్షన్ మహిళలకు 2500 రూపాయలు కళ్యాణ లక్ష్మి లబ్ధిదారు లకు తులం బంగారం విద్యార్థులకు స్కూటీలు ఇస్తామని అబద్ధపు హామీలను చెప్పిన మాస చేశారన్నారు. మోసం చేయడం కాంగ్రెస్ పార్టీ నైజమని మున్సిపల్ ఎన్నికల్లో ఓటు అడిగేందుకు వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులను అభయ హస్తం బాకీ కార్డులను చూపించి హామీలు ఎందుకు నెరవేర్చలేదని నిలదీయాలని అన్నారు. దశా బ్దాల కల అయిన మెడికల్ కళాశాల రామగుండం తీసుకు వచ్చి 510 కోట్ల రూపాయలతో నిర్మాణం చేయించాలని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా సబ్ రిజిస్టర్ కార్యాలయం ఈ ప్రాంతానికి తీసుకు వచ్చాము న్నారు .రామగుండం పారిశ్రామిక ప్రాంతం అభివృద్ధి జర గాలంటే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.46 వ డివిజన్ బిఆర్ ఎస్అభ్యర్థిగా కందుకూరి శ్రీనివాస్ని ఆయన ప్రకటించా రు. నాయకులు మిర్యాల రాజి రెడ్డి ,మూల విజయ రెడ్డి , పర్లపల్లి రవి ,నారాయణ,దాసు మారుతి ,నడిపెల్లి అభిషేక్ రావు, సింహచలం రత్నాకర్,జక్కుల తిరుపతి ,రవి, ఎంచర్ల మహేష్ ,రాజ్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారమే 'ప్రజాబాట' ధ్యేయం

ప్రజాపక్షం/ముత్తారం : విద్యుత్ సమస్యల పరిష్కారమే ప్రజా బాటకార్యక్రమ ముఖ్య ఉద్దేశమని విద్యుత్ శాఖ ఏఈ రాజేందర్ అన్నారు.మంగళవారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామపంచా యతీ ఆవరణంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిం చిన ప్రజా బాట కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ బొంతల అన్నపూర్ణ ఉపేందర్, ఉపసర్పంచ్ హరిత తిరుపతి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య తోపాటు వార్డు సభ్యులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ట్రాన్స్కో ఏఈ మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పంచాయతీ పరిధి లోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో ప్రజా బాట కార్య క్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు నేరుగా పాల్గొని గ్రామస్తుల ఇబ్బందులను అడిగి తెలుసుకు న్నారు.సమస్యల విన్నపమే కాకుండా, అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పనులను వెంటనే చేపట్టడం విశేషం. ఈ ప్రజా బాటలో భాగంగా అడవి శ్రీరాంపూర్ గ్రామంలో తక్కువ ఎత్తులో ఉండి ప్రమాదకరంగా మారిన ట్రాన్స్ఫార్మర్ను గుర్తించి, వెంటనే దాని ఎత్తును పెంచారు. అలాగే నూతనంగా ఎర్త్ సౌకర్యాన్ని అమర్చారు. గ్రామంలో ఒరిగిన విద్యుత్ స్తంభాలు సరిచేసి, ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇళ్లపై ఉన్న ఐరన్ రాడ్లకు కట్టి ఉన్న సర్వీస్ వైర్లను గుర్తించి, వాటిని తొలగించి క్రమబద్ధీకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొంతల అన్నపూర్ణఉపేందర్, ఉప సర్పంచ్ హరితతిరుపతి, గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, వార్డు సభ్యులు సంపత్, మద్దెల దివాకర్, అజయ్ గౌడ్, రమేష్, కోమలత స్వామితో పాటు మైనార్టీ మండల అధ్య క్షుడు వాజీదు పాషా, లక్కం రాజు, బొంతల సమ్మయ్య, సట్ల సారయ్య,బైరి దేవేందర్, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక, మానసికోల్లాసం :ఎస్ఐ

ప్రజాపక్షం/ముత్తారం :క్రీడలతో శారీరక, మానసికో ల్లాసం కలుగుతుందని ముత్తారం ఎస్ఐ రాజకుమార్ అన్నారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేత పారుపల్లి గా నిలిచింది.సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముత్తారం మండల కేంద్రంలోకి చెందిన యూత్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఈ క్రికెట్ టోర్నమెంట్ గత వారం రోజులుగా నిర్వహించగా సుమారుగా 15 టీములు పైగా జట్లు పాల్గొన్నాయి. ఫైనల్ క్రికెట్ టోర్నీ ఫైనల్ మ్యాచ్ హోరాహోరీగా సాగింది. గెలుపొందిన జట్లకుబహుమ తుల ప్రదానోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ముత్తారం సర్పంచ్ సూదాటి రవీందర్, పారుపల్లి సర్పంచ్ చొప్పరి సంపత్, ముత్తారం ఎస్ఐరవికుమార్ గెలుపొందిన పార్టీలు జట్టుకి జట్టుకు రూ.20 వేలు రన్నర్ గానికి ఇచ్చిన టీం కి10 వేలు, అందజేశారు. ఫైనల్ మ్యాచ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్,మ్యాన్ ఆఫ్ ది సీరీస్ నవీన్, బెస్ట్ బౌలర్, బెస్ట్ ఫీల్డర్ కి బహుమతులతో పాటు షీల్డ్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులతో పాటు సర్పంచ్ అన్నపూర్ణఉపేందర్, ఉప సర్పంచ్, స్థాని కులు పాల్గొన్నారు.

## నాణ్యత లోపంతో కూలుతున్న వాటర్ ట్యాంక్ మెట్లు

ప్రజాపక్షం/ముత్తారం : నాణ్యత లోపంతో నిర్మించిన మిషన్ భగీర థ వాటర్ ట్యాంక్ సంబంధించిన మెట్లు పూర్తిస్థాయిలో కూలిపోతుం డడంతోపాటు వాటర్ లీకేజీలతో విద్యార్థులు ఏ క్షణాన ఏం జరుగుతు ందోనని భయాందోళనకు గురవుతున్నారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడుప్రభుత్వ పాఠశాల ఆవరణంలో గత కొన్ని సంవత్స రాల క్రితం నిర్మించిన మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు అధికారుల పర్యవేక్షణ లేకుండా నిర్మాణం చేపట్టడంతో వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టిన కొన్నాళ్లకే మెట్లు కూలిపోతూ ఉండడంతో ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విద్యార్థులు భయాందోళనకు గురవుతు న్నారు. వాటర్ ట్యాంక్ ఇలా కొద్దిరోజులకే కూలిపోవడం పట్ల విద్యా ర్థులు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటర్ ట్యాంక్ ని మరోమారు మరమ్మతులు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రుల తోపాటు గ్రామస్తులు కోరుతున్నారు.

## యువతకు కలెక్టర్ అభినందనలు



ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:కేంద్ర బలగాలలో ఉద్యోగం సాధించిన యువతకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక అభినందనలు తెలి పారు. కేంద్ర బలగాలలో ఉద్యోగాలు సాధించిన యువకులకు మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్ట రేట్ లోని తన చాంబర్ లో కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో తెలంగాణ స్టేట్ పోలీస్ కానిస్టేబుల్ ఎస్సై పరీక్షల కోసం నిర్వహించిన 3 నెలల ఉచిత శిక్షణ కోర్సులో పాల్గొన్న దాసం శ్యామ్, బి. ప్రశాంత్ లకు సి.ఐ.ఎస్.ఎఫ్ లో, రావ వవేని స్వప్న కు బి.ఎస్.ఎఫ్ కేంద్ర బలగాలలో కానిస్టేబుల్ గా ఉద్యో గులు రావడం జరిగిందని, భవిష్యత్తులో వీరు మరింత కష్టపడి జీవి తంలో ఎన్నో విజయాలు సాధించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల్లో ఉత్సాహం నింపేందుకే టైగర్స్ ట్రోఫీ..

పోలీసుల మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరజిల్లా ఎస్పి జానకి షర్మిల..

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:నిరంతరం విధి నిర్వహణలో నిమగ్నమై ఉండే పోలీస్ సిబ్బందికి పని ఒత్తిడిని తగ్గించి,వారిలో శారీరక,మాన సిక ఉత్సాహాన్ని పెంపొందించే లక్ష్యంతో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన "నిర్మల్ పోలీస్ టైగర్స్ ట్రోఫీ" క్రికెట్ టోర్న మెంట్ను జిల్లా ఎస్పి డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ మంగళవారం అట్టహాసంగా ప్రారంభించారు.నిర్మల్ జిల్లా పోలీస్ కార్యాలయం సమీపంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన ఈ ప్రారంభోత్సవ వేడుకలో ఎస్పి స్వయంగా బ్యాటింగ్ చేసి క్రీడాకారు లను ఉత్సాహపరిచారు.ఈ టోర్నమెంట్లో నిర్మల్ సబ్ డివి జన్,బైంసా సబ్ డివిజన్,ఎఆర్హెడ్ క్వార్టర్స్కు చెందిన మూడు ప్రత్యేక జట్లు పాల్గొని తమ ప్రతిభను చాటుకుంటున్నాయి.ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లాఎస్పిమాట్లాడుతూ,శాంతి భద్రతల పరిరక్షణలో నిత్యం కఠినంగా శ్రమించే పోలీసులు ఇలాంటి క్రీడా పోటీల ద్వారా నూతనోత్తేజాన్ని పొందుతారని ఆకాంక్షిం చారు.క్రీడలు కేవలం వినోదం కోసం మాత్రమే కాకుండా,జట్టుగా పనిచేసే తత్వాన్ని (టీమ్ వర్క్) క్రమశిక్షణను నేర్పిస్తాయని,ఇవి విధి నిర్వహణలో సిబ్బందికి ఎంతో తోడ్పడతాయని పేర్కొన్నారు.పోలీ సులు తమ వృత్తిపరమైన బాధ్యతలతో పాటు ఆరోగ్యానికి కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని,క్రమం తప్పకుండా క్రీడల్లో పాల్గొ నడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆమె సూచిం చారు.సిబ్బంది మధ్య పరస్పర అవగాహన,సమన్వయం పెంపొంది చడానికి ఇటువంటి వేదికలు ఎంతో దోహదపడతాయని వివరిం చారు.రెండు రోజుల పాటు సాగనున్న ఈ క్రికెట్ పోటీలలో భాగంగా బుధవారం ఫైనల్ మ్యాచ్ నిర్వహించనున్నారు.ఈ తుది పోరులో విజేతలుగా నిలిచిన జట్టుకు ప్రతిష్ఠాత్మకమైన "నిర్మల్ పోలీస్ టైగర్స్ ట్రోఫీ"ని అందజేయనున్నట్లు జిల్లా ఎస్పివెల్లడిం చారు.మైదానమంతా పోలీసు సిబ్బంది కేరింతలతో,ఉత్సాహపూరిత వాతావరణంలో ఈ పోటీలు ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి,బైంసా ఏఎస్పీ రాజేష్ మీనా ఐపీ ఎస్,నిర్మల్ ఎఎస్పిసాయి కిరణ్ ఐపిఎస్,వివిధ విభాగాలు పోలీస్ అధికారులు,సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మోకాళ్ల మార్పిడికి రోబోటిక్ విధానంతో సత్ఫలితాలు

**ప్రజాపక్షం/కరీంనగర్:**మోకాళ్ల నొప్పులతో బాధపడేవారు శస్త్రచికిత్సపై ఉన్న అపోహలు, భయాలను వీడాలని యశోద హాస్పిటల్ సీనియర్ ఆర్థోపెడిక్ కన్సల్టెంట్ డాక్టర్ సునిల్ దాచేపల్లి సూచించారు. మంగళవారం నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా ఏటా 30 లక్షల మంది మోకాళ్ల మార్పిడి చేయించుకుంటున్నారని, ఇది అత్యంత విజయవంతమైన చికిత్స అని తెలిపారు. నొప్పుల కోసం విపరీతంగా మందులు వాడితే కిడ్నీలు దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. సాంప్రదాయ విధానంతో పోలిస్తే రోబోటిక్ నీ రీప్లేస్‌మెంట్ సర్జరీలో నూటికి నూరు శాతం కచ్చితత్వం ఉంటుందని స్పష్టం చేశారు. దీనివల్ల 30 నుంచి 35 ఏళ్ల వరకు మోకాళ్లు పటిష్టంగా ఉంటాయన్నారు. సర్జరీ చేసిన 4 గంటల్లోనే రోగి నడవచ్చని, 2, 3 రోజుల్లో ఇంటికి వెళ్లవచ్చని చెప్పారు. ఈ విధానంలో నొప్పి, రక్తస్రావం చాలా తక్కువగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఇటీవల అరుణా భోరాకు రోబోటిక్ సర్జరీ చేయించుకొని పూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. నోప్పులకు ఇచ్చే ఇంజక్షన్ లతో తాత్కాలిక ఉపశమనం లభిస్తుంది. ఆ ఇంజక్షన్ తీసుకున్న వారు సైతం తమ వద్ద చికిత్స తీసుకున్నట్లు తెలిపారు. ప్రతినెలా మూడో మంగళవారం అందుబాటులో ఉంటానని, బాధితులు సంప్రదించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో యశోద హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/కరీంనగర్:**పలు అభివృద్ధి పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. రేకుర్తి 20 వ డివిజన్ లో 10 లక్షలతో యుజిడి పైపు లైన్ మరియు రోడ్డు ఫార్మేషన్ పనులు ప్రారంభించారు. శాషామహల 37 డివిజన్ లో 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నా బిఆర్ఎస్, బీజేపీ నాయకులకు కనిపిస్తలేదని కళ్ళున్న కబోదిల్లా మాట్లాడుతున్నారని విమర్శించారు. రాబోయే రోజుల్లో ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే విధంగా ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమాలలో ఎండి తాజ్, లయక్ ఖాద్రి, అబ్దుల్ రహమాన్, నిహాల్ అహ్మద్ అస్తపురం రమేష్, అస్తపురం తిరుమల, వెన్నంరజితా రెడ్డి, పర్వతం మల్లేశం, జక్కుల మల్లేశం, గంగిపెల్లి సంపత్, ఆవూరి లత, కనక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్‌కు అన్ని వసతులు కల్పించాలి

## అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** రానున్న రంజాన్ పండుగకు ప్రణాళిక ప్రకారం అన్ని వసతులు కల్పించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. రంజాన్ సందర్భంగా జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, పోలీసులతో జిల్లాలోని అన్ని మసీద్ కమిటీల అధ్యక్షులు, మైనార్టీ సంఘం ప్రతినిధులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించగా, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. రానున్న రంజాన్ సందర్భంగా జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు, ఆయా గ్రామ పంచాయతీల పరిధిలోని అన్ని మసీద్ లు, ఈద్గాల వద్ద ప్రతి రోజు తాగునీరు, విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, నిత్యం పారిశుధ్య పనులు చేయాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని మున్సిపల్, గ్రామ పంచాయతీ, సెస్ అధికారులను ఆదేశించారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖా ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించాలని, ఆర్ అండ్ బీ, పంచాయత్ రాజ్ శాఖ అధికారులు కావాల్సిన మరమ్మతు, అభివృద్ధి పనులు చేయాలని సూచించారు. పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో రేషన్ సరుకులు, సిలిండర్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ముస్లింలకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ కోసం ముందస్తుగా సమావేశం నిర్వహించిన అధికారులకు మైనార్టీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. కబ్రస్తాన్లలో భారీ వృక్షాలను తొలగించాలని, పరిసరాలు శుభ్రం చేయాలని, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, సిరిసిల్లలో స్లాటర్ హౌస్ నిర్మించాలని, ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశం ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల సమాచారం అందించాలని పలు మసీద్ కమిటీల అధ్యక్షులు కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి భారతి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలి

## ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణ బాధ్యతలను పారదర్శకంగా నిర్వర్తించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు మంగళవారం శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనల గురించి స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే పొరపాట్లకు ఆస్కారం ఉండదని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం ద్వారా అందించిన హ్యాండ్ బుక్ (కర దీపిక) ను చదువుకుని సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని ఆదేశించారు. ఏ సందేహాలు ఉన్నా, అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే మున్సిపల్ కార్యాలయాన్ని ఎంపిక చేసుకుని, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను ఎస్ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా రిటర్నింగ్ అధికారులు తమ స్వీయ పర్యవేక్షణలో విధులు నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, అన్వేష్, మాస్టర్ ట్రెయినర్లు పాల్గొన్నారు.

# పంచాయతీలో రికార్డులు మాయ !!

## ఆగ్రహించిన గ్రామస్తులు

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** మండలంలోని రాజన్నపేట గ్రామంలోని గ్రామ పంచాయతీలో రికార్డులు గయాబ్ అయిన ఘటన నూతన పాలకవర్గంతో పాటు గ్రామస్తులను ఆశ్చర్యానికి గురిచేసింది.వివరాల్లోకి వెళితే రాజన్నపేట గ్రామంలో మంగళవారం నూతన పాలకవర్గం గ్రామ సభ నిర్వహించారు ,గ్రామ పంచాయతీ ఆదాయ,వ్యయ రికార్డులతో పాటు,గత పాలకవర్గాలు చేసిన తీర్మానాలు,పొందిన బిల్లులు, గ్రామపంచాయతీ నిర్వహించాల్సిన రికార్డులు గ్రామ ప్రజలకు చూపించి నూతన పాలకవర్గానికి అప్పజెప్పాలని గ్రామస్తులు,పాలకవర్గ సభ్యులను ప్రశ్నించారు.గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,అవసరం ఉన్న చోట మినీ ట్యాంకులు ఏర్పాటు చేయాలని, ఇంటి పర్మిషన్లు,సెట్ బ్యాక్ విషయంలో పేద ధనిక భేదం లేకుండా పారదర్శకత పాటించాలని, గ్రామంలో చాటింపు వేయడానికి మైక్ ను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు నూతన పాలకవర్గానికి విన్నవించారు..ఈ సందర్భంగా పంచాయతీ సెక్రెటరీ గస్కంటి రవి మాట్లాడుతూ ఏప్రిల్ 9 2021 రోజున నేను బాధ్యతలు చేపట్టినప్పుడు అప్పటి కార్యదర్శి నాకు 2018–2019 సంవత్సరం నుండి కలిగిన రికార్డులను అప్పజెప్పారని,పై సంవత్సరానికి ముందు రికార్డులు ఏలాంటివి అప్పజెప్పలేదని,ఇట్టి విషయం నాపై అధికారి దృష్టికి తీసుకెళ్లగా అతను అప్పజెప్పే రికార్డుల జాబితాను రాతపూర్వకంగా రాజు స్వహస్తాలతో పత్రం రాయించుకొని బాధ్యతలు చేపట్టమని సలహా ఇవ్వడంతో తాను కేవలం వార్షిక సంవత్సరం 2018– 19 నుండి గల రికార్డులను తీసుకొని బాధ్యతలు చేపట్టినట్లు గ్రామస్తులకు,నూతన పాలకవర్గానికి తెలిపారు.

**మాకు ఎలాంటి రికార్డులు చూపెట్టలేదు**

పై విషయమై సర్పంచ్ కల్లూరి బాపురెడ్డి మాట్లాడుతూ 1981లో మా గ్రామం గ్రామపంచాయతీ గా ఏర్పడిన నాటి నుండి 2018 వరకు రికార్డులు మాయమవడం ఏంటని ప్రశ్నిస్తూనే,మా నూతన పాలకవర్గం ఏర్పడిన నాటినుండి గ్రామసభ నిర్వహించే రోజు వరకు మాకు ఎలాంటి రికార్డులు చూపించలేదని తెలిపారు. త్వరలోనే పాలకవర్గం తో చర్చించి తదుపరి నిర్ణయం తీసుకుంటామని మీడియాతో తెలిపారు.

**రికార్డులు మాయమవడం పట్ల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం..ఎంపీ ఓ వెల్లడి...**

రికార్డులు మాయమైన విషయమై ఉపసర్పంచ్ ఉడుగుల యాదగిరి స్పందిస్తూ గత ప్రభుత్వంలో దత్తత గ్రామమైన మా గ్రామానికి కోట్ల నిధులు ఖర్చు చేశామని స్థానిక శాసనసభ్యులు పలుమార్లు పలు సందర్భాల్లో వెల్లడించిన విషయం అందరికీ తెలిసిందేనని, మరి కోట్ల నిధుల అభివృద్ధికి సంబంధించిన తీర్మానాల రికార్డులు ఆదాయ వ్యయ రికార్డులు మాయమవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తుండడంతో విషయంపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి గ్రామపంచాయతీని సందర్శించి రికార్డుల మాయం పట్ల విచారణ చేపట్టి బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు.

**నోటీసులు జారీ చేసి శాఖాపరమైన చర్యలు తీసు-కుంటాం**

రికార్డులు మాయమైన సంఘటన పై ఎంపీ ఓ జోగం రాజును ప్రజాపక్షం ప్రతినిధి చరవాణిలో వివరణ కోరింది. ఈ విషయం మా దృష్టికి ప్రస్తుత సెక్రటరీ గ్రామసభ జరిగిన తర్వాత ఎంపీడీవోకు నివేదిక ఇవ్వడం జరిగిందని పై అధికారుల ఆదేశానుసారం రికార్డుల మాయం పట్ల విచారణ జరిపి తదుపరి బాధ్యులపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# భారతీయ జనతా పార్టీకి సంఘటన్ పర్వ్ కేవలం ఒక ప్రక్రియ కాదు

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** భారతీయ జనతా పార్టీకి సంఘటన్ పర్వ్ కేవలం ఒక ప్రక్రియ మాత్రమే కాదు అది ప్రజాస్వామ్యానికి ఒక మహోత్సవం అని బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డి బోయిన గోపి అన్నారు. మంగళవారం బిజెపి నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నవీన్ ను ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయం పైన పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఇతర రాజకీయ పార్టీలు కుటుంబ కేంద్రిత రాజకీయాలకే పరిమితమై ఉన్న సమయంలో, బూత్ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు పారదర్శకత, భాగస్వామ్యంతో కూడిన, పూర్తి ప్రజాస్వామ్య పద్ధతిలో తమ నాయకత్వాన్ని ఎన్నుకునే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. జనసంఘ్ స్థాపన నుండి భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం వరకు ఎన్నుకోబడిన జాతీయ అధ్యక్షుల పరంపర గమనిస్తే బిజెపిలో ఉన్నత పదవులు గొప్ప బాధ్యతలు వారసత్వంగా కాదు అంకితభావం, ప్రజాసేవ, కృషి దేశసేవ ఆధారంగా మాత్రమే లభిస్తాయి అన్న సత్యానికి సజీవ సాక్ష్యంగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్, రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి,శీలం రాజు, కర్నె హరీష, దుమాల శ్రీకాంత్, నాగుల శ్రీనివాస్ వివిధ మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత,సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం



**ప్రజాపక్షం/కరీంనగర్:**కొత్తపల్లి మండలం మల్కాపూర్, లక్ష్మీపూర్ లో మంగళవారం విడ్స్ స్వచ్ఛంద సంస్థ, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో సైబర్ నేరాల పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కొత్తపల్లి పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ రాజయ్య మాట్లాడుతూ, ప్రస్తుతం అన్ని రంగాల్లో డిజిటల్ లావాదేవీలు, ఆన్లైన్ సేవలు, విస్తృతంగా అందుబాటులోకి వచ్చాయి. ఆన్లైన్ సేవల పేరుతో సైబర్ నేరాలు సైతం పెరుగుతున్నాయి అన్నారు. సోషల్ మీడియా వాట్సాప్ గ్రూపులో వచ్చే లింకులను ఓపెన్ చేయొద్దని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నెంబర్ కి ఫిర్యాదు చేయాలని కోరారు. అదే విధంగా స్థానిక ఐఓబి బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ అనిల్ మహిళలను ఉద్దేశించి సామాజిక భద్రత పథకాల గురించి, బ్యాంకు సేవల గూర్చి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్లు సాగరిక, క్రాంతి కుమార్, తొర్తి శ్రీనివాస్, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వినికిడి యంత్రాలు అందజేత



**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** వినికిడి లోపంతో బాధపడుతున్న ఇద్దరు నిరుపేద మహిళలకు సామాజిక కార్యకర్త వలస నిలయ తన సొంత ఖర్చులతో వినికిడి యంత్రాలను అందజేసి మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని పూసాల రోడ్డులో జరిగిన కార్యక్రమంలో గత కొంతకాలంగా వినికిడి సమస్యలతో బాధపడుతున్న పూసాల గ్రామానికి చెందిన ఇద్దరు నిరుపేద మహిళలు పిట్టల శారద, వద్దంటి శారద లకు జిల్లా చీఫ్ కో.ఆర్డినేటర్ లయన్ వలస నీలయ్య తన సొంత ఖర్చు సుమారు 12 వేల రూపాయలతో రెండు వినికిడి యంత్రాలను క్లబ్ సభ్యులతో కలసి అందజేశారు. ఈ సందర్భంగా వినికిడి యంత్ర గ్రహీతలు లయన్స్ క్లబ్బుకు, వలస నీలయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు డాక్టర్ జూపల్లి తిరుమల్ రావు, 320 జి జి.ఈ.టి మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా కో.ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, పిట్టల వెంకటేశం ,తదితరులు పాల్గొన్నారు.

## పొదుపుతోనే ఆర్థికాభివృద్ధి

ప్రజాపక్షం/కౌటాల:ఆర్థికంగా ఉన్నత స్థితికి చేరుకోవాలంటే ప్రతి ఒక్కరూ పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అధికారి వాసు సూచించారు. కౌటాల మండలంలోని తాటిపల్లి, శిర్శా గ్రామాలలో మంగళవారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కౌటాల, ముత్తం పేట శాఖల ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటల ద్వారా లభించిన ఆదాయాన్ని బ్యాంకుల్లో భద్రపరుచుకోవడం ద్వారా భద్రతతో పాటు ఆర్థిక వృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రైతులు తాము తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి బ్యాంక్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. బ్యాంక్ ఖాతాదారులు తప్పనిసరిగా ప్రభుత్వ బీమా పథకాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని, డిజిటల్ లావాదేవీల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత పాస్ వర్డ్ వివరాలను ఎవరికీ వెల్లడించకూడదని సూచించారు. ఆధార్ అనుసంధానంతో వేలిముద్రల ద్వారా కస్టమర్ సర్వీస్ పాయింట్ సెంటర్లలో లావాదేవీలు చేసుకోవచ్చని, టిజిబి దిశ యాప్ ద్వారా సులభంగా ఖాతా తెరవచ్చని వివరించారు. ఈ సందర్భంగా కళాజాత బృందం మేజిక్ షో ద్వారా సైబర్ నేరాలు, సామాజిక భద్రత పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది మహేష్, శిర్శా గ్రామ సర్పంచ్ గాంధ్ల మల్లేష్, తాటిపల్లి ఉప సర్పంచ్, ఐకెపి కమ్యూనిటీ అసిస్టెంట్ దత్తు పటేల్, ఖాతాదారులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాకు ఇన్‌చార్జి మంత్రి రాక

ప్రజాపక్షం/భీమ్‌గల్ :ఇన్‌చార్జి మంత్రి సీతక్క బుధవారం మండలంలోని మెండోరాకు చేరుకుని మెండోరా నుండి నర్సాపూర్ వరకు 1.85 కోట్ల సీఆర్ఆర్ నిధులతో నిర్మించనున్న బీటీ రోడ్డుపనులకు శంకుస్థాపన చేస్తారని నాయకులు రమేష్ తెలిపారు. మండలకేంద్రంలో 54 కోట్ల వివిధ అభివృద్ధి పనులకు, మెండోరాలో బీటీ రోడ్డుపనులకు శంకుస్థాపన చేస్తారని కావున ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు

## అయిలాపూర్‌లో విద్యుత్ ప్రజాబాట

ప్రజాపక్షం/నందిపేట్: నందిపేట్ మండలంలోని అయిలాపూర్ గ్రామంలో మంగళవారం విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో ప్రజాబాట నిర్వహించారు. రైతులు, గ్రామ ప్రజలు కరెంటు బిల్ చెల్లించాలని లైన్‌మెన్ లింబాద్రి కోరారు. బిల్లులు చెల్లించకుంటే ట్రాన్స్‌ఫార్మర్ బంద్ చేస్తామని, సకాలంలో బిల్లులు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులకు గడువు పెంపు

ప్రజాపక్షం/నిజామాబాద్:తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల సుద్దపల్లిలో 202627 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతిలో ప్రవేశానికి 6 నుంచి 9వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయుటకు దరఖాస్తులు స్వీకరించుటకు జనవరి 21 నుంచి జనవరి 26 వరకు పొడగించబడిందని ప్రధానోపాధ్యాయులు నళిని ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల విద్యార్థినులు మీసేవ సెంటర్లకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఫిబ్రవరి 22న ఉదయం 11 గంటల నుంచి 1 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు.

# గిరిజనుల సంక్షేమం అభివృద్ధికి కృషి చేస్తాం

కలెక్టర్ కె. హరిత



ప్రజాపక్షం/కేరమెరి:జిల్లాలోని గిరిజనుల సంక్షేమ అభివృద్ధికి అధికారుల సమన్వయంతో పూర్తిస్థాయిలో కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. జిల్లా మొదటి మహిళా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆమె మంగళవారం కేరమెరి మండలం జోడెన్ ఘాట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా కుమురం భీం సమాధి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మ్యూజియంను సందర్శించి అక్కడ పొందుపరిచిన గిరిజన సంస్కృతికి సంబంధించిన చిత్రపటాలు, చరిత్రను తిలకించారు. జోడెన్ ఘాట్ గ్రామంలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఈ సందర్భంగా వెల్లడించారు. అంతకుముందు గ్రామానికి విచ్చేసిన కలెక్టర్ కు ఆదివాసీలు సాంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. గిరిజన చరిత్రను ప్రతిబింబించే అలంకరణల గురించి అక్కడి నాయకులు, అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, కుమురం భీం మనుమడు కుమురం సోనేరావు తహసీల్దార్ సంతోష్, మోడీ సర్పంచ్‌లక్ష్మీన్, ఝరి సర్పంచ్ కుమురం మోతుబాయి నరేశ్వర్, రాజేశ్వర్, ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

# బైంసాలో రోడ్డు ప్రమాదంలో నలుగురి దుర్మరణం



ప్రజాపక్షం/బైంసా:బైంసా పట్టణంలోని సుద్దవాగు వంతెనపై సోమవారం అర్ధరాత్రి వేళ ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.నిర్మల్ నుంచి నాందేడ్ మార్గం వైపు వెలుతున్న పరిశ్రమల నిర్వాహణలో వినియోగించే భారీ పరికరాన్ని తీసుకువెలుతున్న ట్రాలీ లారీ,నిజామాబాద్ వైపు నుంచి బైంసాలోనికి వస్తున్న ఏరిటిక వాహనంలో ప్రయాణిస్తున్న వారిలో నలుగురు ప్రమాద స్థలిలోనే దురమరణం పాలయ్యారు.మరొకరి పరిస్థితి ప్రమదకరంగా మారింది. ప్రమాదంలో స్వల్ప గాయాలతో బయటపడ్డ ఇద్దరు బాధితులు సిందే ఆనందవ్,లక్ష్మణ తెలిపిన కథనం ప్రకారం ఘటన వివరాలు ఇలా ఉన్నాయి.కుభీర్ మండలం లోని కుప్టి సర్పంచ్ గంగాధర్ తో పాటు మరో ఐదుగురు గ్రామస్తులు హైదరాబాద్ లో చికిత్స పొందుతున్న గ్రామస్తుడిని పరామర్శించేందు వెళ్లారు.సోమవారం ఉదయం వెళ్లిన వీరందరూ రాత్రి పూట తిరుగు ప్రయాణమయ్యారు.వీరు ప్రయాణిస్తున్న ఏరిటిక వాహనం మరో రెండు నిముషాల వ్యవధిలో బైంసాకు చేరుకునే సమయంలో ప్రమాదానికి గురైంది.సుద్దవాగు వంతెనపై ఎదురెదురుగా వస్తున్న ట్రాలీ లారీ ఏరిటికా వాహనం ఢీకొట్టుకున్నాయి.ఘటనలో ట్రాలీ లారీపై నున్న భారీ పరికరానికి తగిలిన ఏరిటిక వాహనం కుడి వైపు భాగం నుజ్జునుజ్జుగా మారిపోయింది.దీంతో కుబీర్ మండల కేంద్రానికి చెందిన ఏరిటికా వాహన డ్రైవర్ వికాస్ బొప్ప,మధ్య సీట్ కుడి భాగంలో కూర్చున్న మరో ఇద్దరు కొడిమెల పెద్ద రాజన్న,బోయిడి బాబన్న ఘటన స్థలిలోనే దుర్మరణం పాలయ్యారు.ఇక మధ్య సీట్ మధ్య భాగంలో కూర్చున్న గ్రామ సర్పంచు గంగాధర్ తీవ్ర గాయాలతో అపస్మారక స్థితికి చేరుకున్నాడు.క్షతగాత్రుడిని బైంసాలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స నిర్వహించిన అనంతరం మెరుగైన వైద్య సేవ కోసం నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు.ప్రమాద సమాచారం బోయిడి బాబన్నల మృతదేహాలను స్థానికుల సాయంతో బయటకు తీయించారు.అయితే తీవ్రమైన ప్రమాదం కారణంగా బోయిడి బాబన్న శరీరం నుంచి తల భాగం తెగిపోయి వాహనం నుంచి బయట పడిపోయింది.ఇక డ్రైవింగ్ సీట్ నుంచి కింది బాగంలో పడిపోయిన డ్రైవర్ వికాస్ బొప్ప,డోరు ఊడిపోయి రోడ్డుపై పడిపోయిన బోజరామ్ పాటిల్ మృతదేహాలను ట్రాలీ ఆటోలో పోస్టు మార్గం నిమిత్తం ఇక్కడి ఆసుపత్రికి తరలించారు.

# బాధ్యతగా వ్యవహరిస్తూ రోడ్డు ప్రమాదాలను నివారించాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం ప్రభాకర్




ప్రజాపక్షం/ఆదిలాబాద్: ప్రజలు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరిస్తూ రోడ్డు ప్రమాదాలను నివారించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం ప్రభాకర్ రావు అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా మంగళవారం జిల్లాలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం ప్రభాకర్‌రావు పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, వాహనదారులు, డ్రైవర్లు, ప్రజలు, వ్యాపారస్తులు, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం ప్రభాకర్‌రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతగా రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ, ప్రమాదాలను నివారిస్తూ, ప్రాణ నష్టాన్ని తగ్గించాలని తెలిపారు. అదేవిధంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ డిఫెన్సివ్ డ్రైవింగ్‌తో ప్రమాదాలను తగ్గించవచ్చని ఒక వేళ ప్రమాదం సంభవించిన ప్రాణనష్టాన్ని తక్కువ చేసేలా డిఫెన్సివ్ డ్రైవింగ్‌ను ప్రతి ఒక్కరూ అలవరుచుకోవాలని వాటిని పాటించేలా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు ప్రోత్సహించాలని తెలిపారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ప్రాణం పోతే తిరిగి రాదని వాహన నియమ నిబంధనలు పాటిస్తూ ప్రజలు వాహనాలు నడపాలని తెలిపారు. ట్రాఫిక్ పోలీస్ కటౌట్, హాట్స్పాట్ల వద్ద తనిఖీలు చేస్తూ రాంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయడం, జిగ్జాగ్ పద్ధతి ద్వారా డ్రమ్స్ ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలను అరికడుతున్న తీరును ప్రశంసించారు. మండలాలు వారిగా ప్రత్యేక లైసెన్స్ మేళాను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు సెషన్స్ న్యాయమూర్తి సీఎం రాజ్యలక్ష్మీ , అదనపు కలెక్టర్ శ్యామల దేవి, డిఎఫ్ఓ ప్రశాంత్ బాజీరావు పాటిల్, పరిపాలన ఏఎస్పీ పి మౌనిక, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్‌రాథోడ్, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండ్రాల నగేష్, పీపీ సంజయ్ వైరాగిరి, డిసిసి అధ్యక్షుడు నరేష్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కుర్నాపల్లిలో పూరి గుడిసె దగ్ధం

ప్రజాపక్షం/ఏడపలి:ఏడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామంలో మంగళవారం ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. గ్రామానికి చెందిన వెంకట నర్సయ్య అనే వ్యక్తి తన కుటుంబంతో కలిసి ఊరెళ్లిన సమయంలో ఆయన నివసిస్తున్న పూరి గుడిసెకు ప్రమాద వశాత్తు మంటలు అంటుకున్నాయి. ఊరి నుంచి తిరిగి వస్తుండగా గ్రామస్తుల ద్వారా సమాచారం అందుకున్న నర్సయ్య హుటాహుటిన ఇంటికి చేరుకున్నారు. కానీ అప్పటికే గుడిసె పూర్తిగా కాలి బూడిదైంది. ఈ ప్రమాదంలో బట్టలు, బియ్యం రూ. పదివేల నగదు, ఒక తులం బంగారం మంటల్లో కలిసిపోయాయని బాధితుడు కన్నీరుమున్నీరయ్యారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరారు.

## పోగొట్టుకున్న ఫోన్లు అప్పగింత

ప్రజాపక్షం/తాండూర్:మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను మంగళవారం ఇద్దరు యువకులకు అప్పగించినట్లు ఎస్ఐ సౌజన్య తెలిపారు. మాదారం 3 ఇంక్ లైన్ గ్రామానికి చెందిన చిలువేరి సాయికిరణ్ తన శామ్సంగ్ మొబైల్, రేపల్లెవాడ గ్రామానికి చెందిన ఉరడి సాయికుమార్ తన రియల్ మీ మొబైల్ ఫోన్లను ఇటీవల పోగొట్టుకున్నారు. బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్ తో పాటు సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయగా పోలీసు యంత్రాంగం గాలించి మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సౌజన్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ మొబైల్ ఫోన్లను జాగ్రత్తగా ఉంచుకోవాలని, ఒకవేళ పొరపాటున మొబైల్ ఫోన్ పోగొట్టుకుంటే వెంటనే ఆన్లైన్ లో సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ (సిఇఐఆర్) లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పోలీసు శాఖ పూర్తిస్థాయిలో విచారణ జరిపి తిరిగి బాధితులకు అందజేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రాల పేరుతో దాడులు చేస్తే కఠిన చర్యలు

ప్రజాపక్షం/జన్నారం :మంత్రాలు, చేతబడి వంటి మూఢనమ్మకాలతో ఇతరులపై దాడులు చేయడం చట్టరీత్యా నేరమని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జన్నారం ఎస్ఐ గొల్లపల్లి అనూష హెచ్చరించారు. జన్నారం మండలంలోని ధర్మారం గ్రామంలో సోమవారం రాత్రి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారత నాస్తిక సమాజం సహకారంతో మూఢనమ్మకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మంత్రాలకు శాస్త్రీయ ఆధారాలు లేవని, ప్రజలు భయభ్రాంతులకు గురికావద్దని కోరారు. భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్ ఇంద్రజాల ప్రదర్శన ద్వారా మంటలు వెలిగించడం వంటి ప్రయోగాల వెనుక ఉన్న శాస్త్రీయ రహస్యాలను ప్రజలకు వివరించారు. దొంగ స్వాములు, భూతవైద్యులు మంత్రాల పేరుతో అమాయకులను మోసం చేస్తున్నారని విమర్శించారు. సైన్స్ యుగంలో కూడా ఇటువంటి నమ్మకాలను కలిగి ఉండటం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆత్రం గోదావరి, ఉపసర్పంచ్, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్, పోలీసు కళాబృంద సభ్యులు పాల్గొన్నారు.

## వంతెన నిర్మాణంతో తీరిన రవాణా కష్టాలు

ప్రజాపక్షం/కాగజ్ నగర్ :రాంనగర్, దుర్గానగర్ గ్రామాల మధ్య కెనాల్ పై నూతన బ్రిడ్జ్ నిర్మాణం పూర్తి కావడంతో ఎన్నో ఏళ్లుగా ఉన్న రవాణా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. సిర్పూర్ నియోజకవర్గ మాజీ ఎంఎల్‌ఏ కోనేరు కోనప్ప, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కోనేరు కృష్ణారావు పూర్తి అయిన వంతెన నిర్మాణాన్ని పరిశీలించి రాకపోకలను ప్రారంభించారు. గతంలో వర్షాకాలంలో కెనాల్ లో నీరు పెరిగినప్పుడు ఇరు గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయి విద్యార్థులు, రైతులు అత్యవసర పనులపై వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యను గుర్తించిన కోనేరు కోనప్ప ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు మంజూరు చేయించి బ్రిడ్జ్ నిర్మాణం పూర్తి చేయించారు. వంతెన అందుబాటులోకి రావడంతో రైతులు తమ పంటలను సులభంగా మార్కెట్ కు తరలించే వీలు కలిగింది. ప్రజా సమస్యల పరిష్కారంలో కోనేరు కుటుంబం చూపుతున్న నిబద్ధతను ఈ సందర్భంగా గ్రామస్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాంనగర్, దుర్గానగర్ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ ఏర్పాట్ల పరిశీలన

ప్రజాపక్షం/శ్రీరాంపూర్:నస్పూర్ మండలంలోని శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో జనవరి 26న నిర్వహించనున్న 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల ముందస్తు ఏర్పాట్లను శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ పరిశీలించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించిన బాధ్యతలను ఆయా విభాగాల అధిపతులు సమర్థవంతంగా నిర్వర్తించాలని, వేడుకల్లో పాల్గొనే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, కాలనీవాసులకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమృద్ధిగా కల్పించాలని ఆదేశించారు.శ్రీరాంపూర్ ఏరియాలోని వివిధ గనుల్లో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారికి సన్మానం చేయడంతో పాటు మార్చ్ ఫాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# పేదలకు అండగా సిఎం సహాయ నిధి

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్:** ఆపద కాలంలో పేదలకు అండగా ఉండటమే లక్ష్యంగా ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని బిజెపి పట్టణ అధ్యక్షులు శివకుమార్ తెలిపారు. సిర్పూర్ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఆదేశాల మేరకు కాగజ్ నగర్ పట్టణంలోని లోటస్ హౌస్‌లో మంగళవారం లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో భారీగా ఖర్చు చేసి వైద్యం చేయించుకున్న బాధితులకు ప్రభుత్వం నుంచి మంజూరైన ఆర్థిక సాయం ఎంతో ఊరటనిస్తుందని పేర్కొన్నారు. పట్టణంలోని లక్ష్మి నగర్ కాలనీకి చెందిన మొహిముద్దీన్, ద్వారక నగర్‌కు చెందిన శ్రావణి, విజయ్ బస్తీకి చెందిన వజ్రమ్మకు చెక్కులను అందజేశారు. నియోజకవర్గంలోని ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందేలా శాసనసభ్యులు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని ఈ సందర్భంగా నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో కొప్పుల సుధాకర్, కన్నయ్య, శివ శర్మ పాల్గొన్నారు.

# అభివృద్ధికి పనులకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/భీమ్‌గల్:** మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి కట్టుబడి ఉన్నారని కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షులు నర్సయ్య అన్నారు. మంగళవారం 3 కోట్ల టియుఐఎఫ్‌డీ నిధులతో 2, 10 వార్డులలో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమిపూజ చేసి మాట్లాడారు. రానున్న మున్సిపల్ ఎన్నికలు భీమ్‌గల్ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలను పేర్కొన్న ఆయన నిరంతర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బలమైన మద్దతు ఇవ్వాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమం, స్థిరమైన పాలన కావలంటే కాంగ్రెస్ పార్టీయే సరైన ప్రత్యామ్నాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అనంతరావు, గంగాధర్, రాజన్న, దశరథ్, నర్సయ్య, కాంతయ్య, కర్ణం, సేవలాల్, కిషన్, గంగాధర్ పాల్గొన్నారు.

# బస్సు డిపో ఏర్పాటు చేయాలి...

**ప్రజాపక్షం/నందిపేట్:** నందిపేట్ ఆర్‌టిసి బస్సు డిపో ఏర్పాటు చేయాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మంగళవారం ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్ కుమార్ రెడ్డి ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందించారని వినయ్ కుమార్ రెడ్డి చెప్పారు.

# విలేజీ వాటర్ సానిటేషన్ కమిటీని ఏర్పాటు

**ప్రజాపక్షం/ఆర్మూర్:** మండలంలోని రాంపూర్ గ్రామంలో సర్పంచ్ సూలం లావణ్య రాజేందర్ ఆధ్వర్యంలో మంగళవారం జల్‌సేవ అంకలన్ లో భాగంగా విలేజ్ వాటర్ సానిటేషన్ కమిటీని ఎన్నుకున్నామన్నారు. అనంతరం ఓహెచ్‌ఆర్ వాటర్ ట్యాంకును పరిశీలించి గ్రామంలో ఇంటింటికి తిరిగి నీళ్లు ఎలా వస్తున్నాయో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజేందర్, సభ్యులు, మిషన్ భగీరథ ఏఈ, పంచాయతీ కార్యదర్శి, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతే ప్రమాదాల నివారణకు రక్ష

**ప్రజాపక్షం/ఖానాపూర్:** ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, మైనర్ లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వద్దని రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమంలో తెలిపిన నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్.రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణాలను కాపాడాలనే ప్రధాన లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఆరైవ్అలైవ్' కార్యక్రమంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని,నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ ధరించి ప్రమాదల భారీ నుండి ప్రాణాలు కాపాడుకోవాలన్నారు.తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని,వారికి అవగాహన లేకపోవడంతో అతివేగంగా వెళ్లి వారికే కాకుండా ఇతర వాహనదారులకు ప్రమాదాలు అయి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు.ఇలాంటి వాటిపైన ఖానాపూర్ సీఐ,ఎస్ఐ,ఆటో యూనియన్ డ్రైవర్లకు,పేద వెహికిల్ యూనియన్ డ్రైవర్లకు,అవగాహన సభ ఏర్పాటు చేయాలని అన్నారు.మద్యం సేవించి వాహనం నడపడం ఒక వ్యక్తినే కాదు,ఒక




కుటుంబం మొత్తపు జీవితాన్ని నాశనం చేస్తుందని సూచించారు.ఈ ర్యాలీ సందర్భంగా ఖానాపూర్ ఆటో డ్రైవర్లు ఎమ్మెల్యే కు పలు విజ్ఞప్తులు చేశారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఆటో డ్రైవర్ల లైసెన్స్,ఇన్సూరెన్స్ పై ఉన్న ఫీజును తగ్గించేందుకు ఆర్టీ అధికారులతో మాట్లాడుతానన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో ఖానాపూర్ పట్టణ సీఐ అజయ్,ఎస్ఐ రాహుల్ గైక్వాడ్,ఖానాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజుల సత్యం మాజీ వైస్ చైర్మన్ కావలి సంతోష్,కాంగ్రెస్ నాయకులు మధిరే సత్యనారాయణ,నేత శ్యామ్,అమానుల్లా ఖాన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసంలో ముస్లింల కొరకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

### కలెక్టర్ అభిలాష అభినవ్ ..

**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్:** మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రంజాన్ మాసంలో చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులు,ముస్లిం మత పెద్దలతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రంజాన్ నెలలో మసీదుల దగ్గర నిరంతరం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.మసీదుల దగ్గర ప్రార్థనా సమయాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు.మసీదుల పరిసర ప్రాంతాల్లో అవసరమైన చోట రోడ్లకు మరమ్మత్తులు చేయాలని,పార్కింగ్ సమస్యలు ఏర్పడకుండా చూడాలన్నారు.మసీదులలో ఎప్పుడూ త్రాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు.ప్రార్థనా సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు.రంజాన్ మాసంలో ముస్లింలకు ఏవైనా సమస్యలు ఎదురైతే అధికారులు త్వరితగతిన స్పందించి,వారి సమస్యలను పరిష్కరించాలన్నారు.మసీదుల పరిసర ప్రాంతాల్లో ఏవైనా సమస్యలు ఉంటే వాటి వివరాలు తెలిపేందుకు క్యూ ఆర్ కోడ్




ఏర్పాటు చేస్తామని,దీని ద్వారా సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు.రంజాన్ పండుగవాడు అన్ని ఈద్గాలలో ప్రార్థనలు చేసుకునేందుకు వీలుగా తగు చర్యలు చేపట్టాలన్నారు.ఈద్గాలలో త్రాగునీరు.షామియానాలు,ఇతర ఏర్పాట్లను చేయాలన్నారు.పిచ్చి మొక్కలు,పొదలు తొలగించి ఈద్గా పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు.అన్ని మతాల పండుగలను సహోదర భావంతో జరుపుకోవాలని కోరారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్,కిషోర్ కుమార్,బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్,మైనారిటీ అధికారి మోహన్ సింగ్,ఆర్డీవో రత్నకళ్యాణి,ముస్లిం మత పెద్దలు,ఇతర అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు: సుదర్శన్ రెడ్డి

**ప్రజాపక్షం/బోధన్:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందచేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. బోధన్ నియోజకవర్గంలోని సాలూరా మండలం సాలంపాడ్ గ్రామంలో గ్రామ సర్పంచి శీలం నర్మద సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన గ్రామ పంచాయతీ భవన ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పాల్గొని, గ్రామ పంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. నంతరం కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను సైతం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. గ్రామాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. సాలంపాడ్ గ్రామంలో గ్రామ సర్పంచ్‌ను గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అభినందనీయమన్నారు. గ్రామ సర్పంచి శీలం నర్మద సంతోష్ రెడ్డి గ్రామ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుక రాగా ఆయన సానుకూలంగా స్పందించి నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని హామీనిచ్చారు. అనంతరం గ్రామ సర్పంచి దంపతులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజిరెడ్డి, పార్టీ నాయకులు నాగేష్ రెడ్డి, నాగేశ్వర్ రావు, తహసీల్దార్ శశి భూషణ్, ఎంపీడీవో శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి గ్రామస్తులు పాల్గొన్నారు.

# బైంసా రోడ్డు ప్రమాద స్థలాన్ని సందర్శించిన ఎస్పి

### సమగ్ర దర్యాప్తుకు ఆదేశం..

**ప్రజాపక్షం/బైంసా:** బైంసా పట్టణంలోని అర్‌టీసీ బస్ డిపో సమీపంలో ఉన్న వంతెనపై సోమవారం అర్ధరాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాద స్థలాన్ని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ సందర్శించారు.ఈ ప్రమాదంలో నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోగా,గాయపడిన వారు ప్రస్తుతం నిజామాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఘటన జరిగిన వెంటనే స్పందించిన పోలీసులు సహాయక చర్యలు చేపట్టిన తీరును,ప్రమాదం జరిగిన పరిస్థితులను ఎస్పీ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ ప్రమాదానికి గల కారణాలపై లోతైన,సమగ్ర దర్యాప్తు చేపట్టాలని అధికారులను ఆమె ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు రాత్రి సమయాల్లో వీలైనంత వరకు ప్రయాణాలు తగ్గించుకోవాలని,కేవలం అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ప్రయాణాలు చేయలని సూచించారు.వాహనదారులు వేగ నియంత్రణ పాటిస్తూ,రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని కోరారు.నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల ఇలాంటి విసాదకర ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు బైంసా ఏఎస్పీ రాజేష్ మీనా ఐపీఎస్,ఇన్స్పెక్టర్ సాయి కుమార్,ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోరు దీక్షకు హాజరైన తెలంగాణ ఉద్యమ కళాకారులు

**ప్రజాపక్షం/నిజామాబాద్:** తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఛలో ఇందిరా పార్కు తెలంగాణ ఉద్యమ కళాకారుల పోరు దీక్షకు నిజామాబాద్ జిల్లా కళాకారులు హాజరయ్యారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. అనంతరం సాంస్కృతిక శాఖ సలహాదారులు దరువు అంజన్న, అనువోజు వెంకటేష్‌ను కలిసి జిల్లాకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి చిట్టిబాటు, గణేష్ మాట్లాడుతూ ఉద్యమంలో ఆట పాటల ద్వారా ప్రజలను చైతన్యపర్చిన కళాకారులంసారథి ఉద్యోగాల కోసం ఎందరో రాజకీయ నాయకులను కలిసామన్నారు. అర్హులైన ప్రతి కళాకారునికి సారథిలో ఉద్యోగంనిచ్చి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో కళాకారులు కర్క రమేష్, మహేందర్, సంజీవ్, సంతోష్, గోపాల్, స్రవంతి, గోదావరి, నవీన్, సద్గురు, సాగర్ పాల్గొన్నారు.

# బిఎంఎస్‌లో భారీ చేరికలు

**ప్రజాపక్షం/నస్పూర్:** సంస్థ పరిరక్షణ, కార్మిక హక్కుల రక్షణే లక్ష్యంగా సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) పనిచేస్తుందని ఆ యూనియన్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య అన్నారు. శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో సింగరేణి సర్వీసెస్ అండ్ ప్రొటెక్షన్ కార్ప్స్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఇతర యూనియన్ల నుంచి భారీ సంఖ్యలో సభ్యులు బిఎంఎస్ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతికూల పరిస్థితుల్లోనూ సంస్థ ఆస్తులను కాపాడుతున్న సెక్యూరిటీ విభాగం కార్మికుల సేవలు సైన్యంతో సమానమని కొనియాడారు. సెక్యూరిటీ విభాగానికి గౌరవప్రదమైన డిజిగ్నేషన్ మార్పు, ఆర్థిక ప్రయోజనాలు కలిగించే క్యాడర్ స్కీమ్ మరియు పదోన్నతుల కోసం యూనియన్ తరపున పూర్తిస్థాయిలో కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ద్వంద్వ వైఖరితో సింగరేణిని నిర్వీర్యం చేసే కుట్రలను కార్మికులు చైతన్యంతో అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్ అండ్ పిసి విభాగానికి చెందిన పబ్బతి మల్లేష్, అప్పాల రవీందర్, అష్టకాల శ్రీధర్, ఆకుతోట బాలకృష్ణ, బొప్ప లక్ష్మణ్ సహా పలువురు యూనియన్‌లో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు నాతాడి శ్రీధర్ రెడ్డి, రాగం రాజేందర్, బోయిన మల్లేష్, కట్టుకూరి సతీష్, రాజారాం కిరణ్ పాల్గొన్నారు.

# వనదేవతల బోర్డుకు అటవీ శాఖ అడ్డంకులు

**ప్రజాపక్షం/జైపూర్:** ఆదివాసీల ఆరాధ్య దైవాలైన సమ్మక్క–సారలమ్మ బోర్డు ఏర్పాటుపై అటవీ శాఖ అధికారులు అడ్డంకులు సృష్టించడం శోచనీయమని భక్తులు మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. జైపూర్ మండల కేంద్రంలోని వేలల మల్లన్న గుడి సమీపంలో మంచిర్యాల, చెన్నూర్ ప్రధాన రహదారిపై ఉన్న ఈ పవిత్ర స్థలంలో కొత్త బోర్డు ఏర్పాటుకు జిల్లా అటవీ శాఖ అధికారి, సెక్షన్ అధికారులు నిబంధనల పేరుతో అనుమతి నిరాకరించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. సుమారు 80 ఏళ్ల క్రితం ఇక్కడ దేవతల ప్రతిమలు బయటపడినప్పటి నుండి ప్రతి ఏటా సంప్రదాయబద్ధంగా జాతర నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. గతంలో ఉన్న కమాన్ బోర్డు పూర్తిగా తుప్పుపట్టి దెబ్బతినడంతో రహదారిపై వెళ్లే భక్తులకు గద్దెలు కనిపించడం లేదని వారు తెలిపారు. అటవీ శాఖ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి అనుమతులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న జాతరకు కనీస గుర్తింపు బోర్డు కూడా లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ అటవీ శాఖ తన మొండివైఖరి వీడి సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు.

# విద్యార్థులు శ్రద్ధగా చదివి మంచి స్థాయిలో స్థిరపడాలి

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** విద్యార్థులు శ్రద్ధగా చదివి మంచి స్థాయిలో స్థిరపడాలని మగ్దూంపూర్ గ్రామ మాజీ సర్పంచు బీమన్‌పల్లి లక్ష్మీ నారాయణ అన్నారు. ఆయన మంగళవారం మగ్దుంపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ఎల్‌ఈడీ టీవీని వితరణ చేశారు. ఆయన మాట్లాడుతూ తమ తల్లితండ్రుల కలలను సాకారం చేసేందుకు ప్రతీ విద్యార్థి కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజేష్, ఉపాధ్యాయులు ప్రేమాజీ, షఫీ, సంతోష్‌కుమార్, సాయిలు, గ్రామపెద్దలు సిద్దాగౌడ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ కంటి వైద్య శిబిరం

**ప్రజాపక్షం/బాల్కొండ:** మండలంలోని కిసాన్‌నగర్‌లోని లయన్స్ క్లబ్ భవనంలో మంగళవారం కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఆర్మూర్ లయన్స్ కంటి ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ పుణ్యరాజు 60 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో మోతిబిందు ఉన్న వారిని గుర్తించి శస్త్ర చికిత్సల కోసం ఆర్మూర్ లయన్స్ కంటి ఆస్పత్రికి తరలించారు. లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ చాకు లింగం, జోనల్ చైర్మన్ జ్ఞానసాగర్‌రెడ్డి, బాల్కొండ లయన్స్ క్లబ్ అధ్యక్షులు దినేష్ పటేల్, మధుసూదన్, సునీల్ పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

**ప్రజాపక్షం /కాగజ్‌నగర్ :** కాగజ్ నగర్ పట్టణంలోని ప్రజాలైఫ్ కేర్ ఆసుపత్రిలో మంగళవారం ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి వచ్చిన 41 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 21 మందికి ఆపరేషన్లు అవసరమని వైద్యులు గుర్తించారు. వీరికి విడతల వారీగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సిర్పూర్ శాసనసభ్యులు, ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ ప్రతి మంగళవారం కంటి పరీక్షలు నిర్వహించబడతాయని వెల్లడించారు. కంటి శుక్లాలు ఉన్న వారు, చూపు మందగించిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజల ఆరోగ్యం పట్ల నిబద్ధతతో ఇటువంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.


## ఉపాధిహామీ పనులను ప్రారంభించిన సర్పంచ్

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** మండలంలోని పిప్రి గ్రామంలో మంగళవారం ఉపాధిహామీ పని ని సర్పంచ్ బందెల కిరణ్, ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్, కార్యదర్శి మురళి కాంత్ కలిసి ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధిహామీ పనులను గ్రామస్తులు వినియోగించుకుని నిర్ధేశించిన కొలతలను బట్టి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కామారెడ్డిలో వైభవంగా ఇందిరమ్మ విగ్రహావిష్కరణ

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** కామారెడ్డి జిల్లా కేంద్రంలో మంగళవారం పండగ వాతావరణం తలపించింది. స్థానిక పాత బస్టాండు చౌరస్తాలో భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ నూతన విగ్రహావిష్కరణ మహోత్సవం వైభవంగా జరిగింది. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమానికి తరలి రాగా ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా పీసీసీ మహేష్‌కుమార్‌గౌడ్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క హాజరు కాగా డీసీసీ చైర్మెన్ ఏలే మల్లికార్జున్ వారికి ఘన స్వాగతం పలికారు. ఇందులో భా గంగా ఇందిరాగాంధీకి నివాళులర్పించి ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ కైలాస్ శ్రీనివాస్, షబ్బీర్‌అలీ, ఎంపీ సురేష్‌కుమార్ షెట్కార్, గ్రంథాలయ చైర్మెన్ మద్దె కామారెడ్డి మండల అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బైపాస్ వరదనీటి డ్రైనేజీకి ఎమ్మెల్యే శంకుస్థాపన



**ప్రజాపక్షం/నిజామాబాద్:** బైపాస్ రోడ్డు కుడివైపున వరద నీటి డ్రైనేజీ నిర్మాణ పనుల కోసం రూ. 6 కోట్ల 17 లక్షల నిధులతో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ బైపాస్ లహరి హోటల్ ముందు నుంచి సుమారు రెండు కిలోమీటర్ల మేర డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నామన్నారు. బైపాస్ రోడ్డుపై వర్షాకాలంలో తరచూ నీరు నిల్వ కావటం, రోడ్డు దెబ్బ తినడం వంటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రజల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. త్వరలోనే పనులు పూర్తి చేసి డ్రైనేజీని వినియోగంలోకి తీసుకరానున్నట్లు తెలిపారు. రహదారులు దెబ్బ తినకుండా వరదనీటిని కాలువల ద్వారా సురక్షితంగా తరలించేలా ప్రాజెక్టు రూపు దిద్దుకుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ముప్ప గంగారెడ్డి,పీసీసీ డెలిగేట్ శేఖర్‌గౌడ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సంజీవ్‌రెడ్డి, నాయకులు ఉమ్మాజీ నరేష్‌తో పాటు నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతే లక్ష్యం...'అరైవ్ అలైవ్'తో వినూత్న ప్రచారం..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ప్రతిపాదించిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమం మంగళవారం నిర్మల్ జిల్లా ఐ.డి.ఓ సి ప్రాంగణలో ఉత్సాహంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణరావు ముఖ్య అతిథిగా హాజరై'అరైవ్ అలైవ్' నినాదాలు రాసిన గాలిపటాలను ఎగురవేసి ప్రజలకు వినూత్నంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,ప్రతి ఒక్కరూ సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు డిఫెన్సివ్ డ్రైవింగ్ ఏకైక మార్గమని స్పష్టం చేశారు.వాహనదారులు వేగ నియంత్రణ పాటించడంతో పాటు,రోడ్డు పై ప్రయాణించే ఇతరుల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్టు పెట్టుకోవాలని మంత్రి సూచించారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా అమూల్యమైన ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ చేపడుతున్న ఈ అవగాహన ఉద్యమం ప్రజల్లో మంచి మార్పు తీసుకువస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ,జిల్లాలో రోడ్డు ప్రమాదాల తీవ్రతను తగ్గించేందుకు సాంకేతికతతో పాటు అవగాహన కార్యక్రమాలను సమాంతరంగా అమలు చేస్తున్నామని తెలిపారు.వాహనదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్,అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు ప్రతిఒక్కరూ పాటించాలి



**ప్రజాపక్షం/బోథ్ :** ఆదిలాబాద్ జిల్లా పోలీసు ఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్ లో అరైవ్ అలైవ్ పేరుతో నిర్వహించిన జాతీయ భద్రతా మసోత్సవాలు,ట్రాఫిక్ నియంత్రణల అవగాహన సదస్సుకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మంగళవారం హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన గ్రామాల ప్రజలకు అవగాహన లేకపోవడం వల్లనే లైసెన్సులు,హెల్మెట్ లు ధరించకుండా వాహనాలు నడుపుతున్నారని అన్నారు.వాటిని నివారించాలంటే జిల్లా కేంద్రంలోనే కాకుండా మండల కేంద్రాల్లో లైసెన్సులు జారీ కేంద్రాలను పెడితే తప్పకుండా లైసెన్సులు డ్రైవింగ్ నివారణ సాధ్యమవుతుందని తెలిపారు.సమాజంలో ప్రతీ ఒక్కరు నైతిక బాధ్యత కలిగి ఉండాలని,వాహనాలు నడిపే సమయంలో తప్పకుండా పోలీసు నియమాలను పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, జిల్లా జడ్జి,అడిషనల్ ఎస్పీ మౌనిక,డిఎఫ్ఓ పాటిల్,డిఎస్పీ జీవన్ రెడ్డి,రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ పాల్గొన్నారు.

## స్వీయ క్రమశిక్షణే బంగారు భవిష్యత్తుకు బాట

**ప్రజాపక్షం/బాల్కొండ :** పీఎంసీ జడ్పీహెచ్ఎస్ బాల్కొండ విద్యార్థులలో ప్రేరణను కలిగించడానికి విద్య, వ్యక్తిగత నైపుణ్యం వైపు సాధికారత, మార్గనిర్దేశం చేయడం కోసం గిరిరాజ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ రాజేష్‌చే ఒక అంతర దృష్టి నిపుణుల చర్చ సెషన్ నిర్వహించామన్నారు. విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్న కలలు గన్న కెరియర్ సౌధాన్ని పటిష్టంగా నిర్మించుకోవాలన్న 'స్వీయ క్రమశిక్షణ' ఎంతో అవసరమని అందుకు ప్రత్యక్ష ఉదాహరణలుగా ఒక పేపర్ బాయి ఎపిజె అబ్దుల్ కలాం భారత రాష్ట్రపతిగా ఎదిగిన విషయం అలాగే ఒక ఛాయ్ వేసే వ్యక్తి ప్రస్తుతం పిఎం మోడీ అఖండ ఖ్యాతిని గడించిన మోడీలు ప్రత్యక్ష ఉదాహరణలుగా తీసుకోవాలన్నారు. పరిసరాల ప్రభావముంటుందని, ప్రశాంతంగా ఉంటే లక్ష్యసాధనకు తోడ్పడుతాయని, అందుకే విద్యార్థులు ముందుగా ఎలాంటి అవరోధాలు లేకుండా ఎలాంటి ప్రలోభాలకు ముఖ్యంగా ఫోన్లకు దూరంగా ఉండాలని ప్రతి సమస్యకు పరిష్కారమంటుందుని ప్రతి విద్యార్థి సానుకూల దృక్పథంతో ముందుకెళ్లాలన్నారు. ఎంఈఓ రాజేశ్వర్, ఉపాధ్యాయ బృందం రాజేష్‌ను ఘనంగ ఆసన్మానించారు. కార్యక్రమంలో ప్రశాంత్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యే..గ్రామస్తుల హర్షం..

**ప్రజాపక్షం/తానూర్:** తానూర్ మండం ఎల్వీ,గ్రామంలోని పాత,కొత్త కాలనీలలో ప్రజలక తాగు నీటి సమస్య తీవ్రంగా ఉందని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ దృష్టికి తీసుకెళ్లగా సమస్య పరిష్కారానికి ఆయన కృషి చేశారు.బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యాతలం చిన్నారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రోజున రెండు బోర్లు వేయించటంతో నీరు పడటంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.బోర్లు వేయించేందుకు నిధులు కేటాయించి సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే కు గ్రామస్తులు,కాలనీ వాసులు ధన్యవాదాలు తెలియజేశారు.త్వరలోనే మోటార్,పైపు లైన్ ఏర్పాటు చేయనుండడంతో స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొట్టే కృష్ణ, దత్తు, పాలవర్ గంగాధర్,ఎగ్గం నవీన్ రెడ్డి, బి.గంగాధర్,కాశీనాథ్,బి.కిషన్,సాయినాథ్, మహేష్,బాబూర, ప్రసాద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలి..



**ప్రజాపక్షం/దిలావర్‌పూర్:** క్రీడల పట్ల మక్కువ పెంచుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని దిలావర్‌పూర్ మండల విద్యాధికారి పి.సదానందం అన్నారు.సి.ఎం.కప్ క్రీడోత్సవాల భాగంగా మంగళవారం సిర్గాపూర్ క్లస్టర్ లోని సిర్గాపూర్,లోలం,మయాపూర్,కాల్వ లోని క్రీడాకారులకు సిర్గాపూర్‌లో నిర్వహించిన పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు.క్లస్టర్ స్థాయిలో చక్కగా రాణించి మండల,జిల్లా స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం సిర్గాపూర్ సర్పంచ్ చైతన్య,న్యూ లోలం సర్పంచ్ సూరా లతిత,నరసింహనాయుడు,మండల పరిషత్ అధికారి గోవర్ధన్,వ్యాయమ ఉపాధ్యాయ జిల్లా అధ్యక్షుడు గోగ్లోత్ అంబాజి తదితరులు పాల్గొన్నారు.

**నేడు దిలావార్ పూర్ క్లస్టర్ సి.ఎం.కప్ పోటీలు..**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దిలావార్‌పూర్ క్లస్టర్ లోని దిలావర్ పూర్,మడెగాం క్రీడాకారులకు పోటీలు నిర్వహిస్తున్నట్లు పి.డి.అంబాజి తెలిపారు.సుమారు 285 మంది క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని,రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతిఒక్కరు పాల్గునడానికి ప్రయత్నం చెయ్యాలని కోరారు.

**మామడ:** ఈ రోజు మామడ మండలంలో సీఎం కప్ ఆటలు క్లస్టర్ వైజ్‌గా మామడ జడ్పీహెచ్ఎస్ పాఠశాల నందు ఘనంగా ప్రారంభించడం జరిగింది.ఈ ఆటలలో సెలెక్షన్ అయిన వాళ్లని 28 తారీకు నుంచి 31 తారీకు వరకు మామడ మండలంలో మండల్ లెవెల్ సీఎం కప్ ఆటలు జరుగుతాయని ఈ యొక్క ఆటలు విద్యార్థుల భవిస్యత్తులో ముందుకు వెళ్లడానికి ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఈ ఆటలలో ఎవరికి ఎటువంటి ఇబ్బంది జరగకుండా సామరస్యంగా కలిసిమెలిసి ఆడవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుశీల్ రెడ్డి,ఎంఈఓ వెంకటరమణారెడ్డి,మామడ జిపిఓ నువ్వుల రాజేందర్ సర్పంచు చంద్రకళ సురేందర్,ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్,పిడి సత్యనారాయణ,పోశెట్టి,క్రీడాకారులు యువకులు పాల్గొనడం జరిగింది.

## గ్రామ సమస్యలపై సర్పంచ్ దృష్టి.. పరిష్కారానికి కృషి

**ప్రజాపక్షం/ఎడపలి:** ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్ గ్రామంలో గ్రామ సమస్యలపై సర్పంచి గెంటే అలేఖ్య దృష్టి సారించారు. ఈ మేరకు గ్రామంలో యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్యంలో భాగంగా పెద్ద ఎత్తున కూలీలను నియమించి గ్రామంలోని డ్రైనేజీలను శుభ్రం చేయించారు. అలాగే గ్రామంలోని అన్నీ కరెంట్ స్తంభాలను విద్యుత్ దీపాల మరమ్మత్తులు చేయించి నూతన బల్బులను ఏర్పాటు చేయించారు. అలాగే గ్రామంలోని ప్రజారోగ్యంపై దృష్టి సారిస్తూ స్థానిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో సమావేశమై గ్రామంలో సీజనల్ వ్యాదులపై చర్చించారు. ప్రజలకు అందుతున్న వైద్య సదుపాయాలు, సేవలపై ఆరా తీశారు. వైద్య సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ వైద్యం అందించాని కోరారు. ఈ కార్యక్రమంలో గెంటే శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికల రక్షణకు కరాటే శిక్షణ



**ప్రజాపక్షం/ఖానాపూర్‌రూరల్:** బాలికల రక్షణ కోసం రాణి లక్ష్మిబాయి ఆత్మరక్ష ప్రవేశిక్షన్ లో బాగంగా ఖానాపూర్ మండలం బీర్నంది జడ్పీహెచ్ఎస్ లో కరాటే శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు కరాటే మాస్టర్ మచ్చ మనోహర్ తెలిపారు.ఈ మేరకు మంగళవారం పాఠశాలలో బీర్నంది సర్పంచ్ జక్కుల నవీన్ యాదవ్,ప్రధానోపాధ్యాయులు జీఎల్వీ ప్రసాద్‌లు కరాటే శిక్షణ తరగతులను ప్రారంభించారు.సర్పంచ్ నవీన్ యాదవ్ మాట్లాడుతూ ఇటీవల విద్యార్థినిలు,మహిళల పైన భౌతికదాడు జరుగుతున్న దృష్ట్యా బాలికల స్వీయ రక్షణ పద్ధతుల కోసం కరాటే నేర్చుకోవలసిన అవసరం ఉందన్నారు.మూడు నెలలు శిక్షణ కాలంలో విద్యార్థినిలు శారీరక దాడుల్లో తమను తాము రక్షించుకునే పద్ధతులు నేర్పించడం జరుగుతుందని కరాటే మాస్టర్ మనోహర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్.జీఎఫ్ సెక్రటరీ రవి గౌడ్,సుధాకర్,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 73 ఫిర్యాదులు

**ప్రజాపక్షం/నిజామాబాద్:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 73 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్‌తో పాటు సబ్‌కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియా, అదనపు డీసీపీ బస్వారెడ్డి, ఆర్డీఓ రాజేంద్రకుమార్, కమీషనర్ దిలీప్‌కుమార్, పీడీ పవన్‌కుమార్, ఏసీపీ శ్రీనివాస్‌లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాషాయ జెండా ఎగరవేయటమే లక్ష్యం

**ప్రజాపక్షం/భీమ్‌గల్:** రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలేటి మల్లికార్జున్ ఆధ్వర్యంలో భీమ్‌గల్ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. భీమ్‌గల్ మున్సిపల్‌పై కాషాయ జెండా ఎగరవేయటమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కంకణబద్ధులై పని చేసి 12 కౌన్సిలర్ నెంబర్లను గెలిపించి భీమ్‌గల్ మున్సిపల్ చైర్మన్ పదవిని దక్కించుకోవాలని దిశ నిర్దేశంచేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరికలు

**ప్రజాపక్షం/భీమ్‌గల్:**భీమ్‌గల్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు, వీడీసీ అధ్యక్షులు నీలం రవి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు షవ్వ అశోక్, కర్నె నరేష్‌లు మంగళవారం బీఆర్ఎస్‌లో చేరగా వారికిమాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. కార్యక్రమంలో నర్సయ్య, రవి, నర్సయ్య, మహేందర్ పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/తలమడుగు:** సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని విలేజ్ పోలీస్ ఆఫీసర్ రవీందర్, ఎస్పీ సిఎఫ్‌ఎల్ కౌన్సిలర్ కమలాకర్ అన్నారు. మంగళవారం తలమడుగు మండలం దేవాపూర్ గ్రామంలో పోలీస్ శాఖ, మావల సిఎఫ్‌ఎల్ ఆధ్వర్యంలో సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీకే ఫైల్స్, రివార్డ్ ఫైల్స్, ఫోన్‌కు వచ్చే మెసేజ్‌లు, ఓటిపిలకు, ఫోన్లకు స్పందించవద్దని తెలిపారు. లక్కీడ్రా పేరుతో, రుణాలు ఇస్తామని ఆశ చూపి లేదా డిజిటల్ అరెస్టుల పేరుతో భయభ్రాంతులకు గురిచేసి సైబర్ నేరాలు అమాయక ప్రజల ఖాతాలు ఖాళీ చేస్తున్నారని అన్నారు. సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎలాంటి అనుమానం ఉన్న సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సంప్రదించాలని తెలిపారు.

## కేసుల విచారణలో జాప్యం ..సహించేది లేదు

**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్ల :** కేసుల విచారణలో ఎలాంటి జాప్యం జరిగినా సహించేది లేదని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తు చేపట్టి నేరస్తులకు తప్పకుండా శిక్ష పడేలా కృషి చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. .పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరంగా పరిష్కరించేందుకు న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ప్రాసిక్యూషన్‌లో భాగంగా కోర్టు వారు జారీ చేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై, తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తూ పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై ఉక్కుపాదం మోపాలని,ప్రతి రోజు రౌడీ,హిస్టరీ షీటర్స్ ని తనిఖీ చేస్తూ వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, వేంకటేశ్వర్లు, శ్రీనివాస్, డిసిఆర్ బి ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రవి, పిసిఆర్ ఇన్స్పెక్టర్ మధుకర్, ఆర్.ఐ లు మధుకర్, యాదగిరి, రమేష్, ఎస్.ఐ లు ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని రకాలుగా సన్నద్ధం కావాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు .ఎన్నికల సంఘం కమిషనర్లు,మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,పోలింగ్ కేంద్రాలలో తగు ఏర్పాట్లను చేయాలన్నారు.ఆర్వో,నోడల్ అధికారులు,మాస్టర్ ట్రైనర్ల శిక్షణ గురించి చర్చించారు.ఎఫ్ఎస్టి,ఎస్ఎస్టి తదితర బృందాలు ఏర్పాటుకు సిద్ధంగా ఉండాలని అన్నారు.ఈ విసి అనంతరం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ,మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.మున్సిపాలిటీల వారిగా పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకున్నారు.అన్ని పోలింగ్ కేంద్రాలలో అవసరమగు మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు.ఎన్నికల నిర్వహణకు ఎంత మంది సిబ్బంది అవసరం అవుతారో అంచనా వేసుకొని,తదనుగుణంగా సిబ్బందిని నియమించుకోవాలన్నారు.బ్యాలెట్ పేపర్ల అవసరాలను బట్టి వాటిని ముద్రించేందుకు ఏజెన్సీలు గుర్తించాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్,కిషోర్ కుమార్,భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్,డీఈవో భోజన్న,సిపిఓ జీవరత్నం,మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్,సుందర్ సింగ్ ,ఇతర అధికారులు,సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/పిట్లం:**జుక్కల్ నియోజకవర్గకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం జాతీయ బిసి సంక్షేమసంఘం కామారెడ్డి జిల్లా 2026 సంవత్సరపు క్యాలెండర్‌ను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొన్న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా అత్యాధికంగాబిసి సర్పంచులే గెలవడం ఎంతో సంతోషకరంగా ఉందని పేర్కొన్నారు. బిసిల ఐక్యతకు అందరూ కలిసికట్టుగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంక్షేమసంఘం కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు నీలకంటి సంతోష్, జుక్కల్ నియోజకవర్గ ఇన్‌చార్జీ ఆకుల లక్ష్మణ్‌యాదవ్, పిట్లం మండల అధ్యక్షుడు ససపుల మధుకృష్ణ, యూత్ ఇన్‌చార్జీ సాయికిరణ్‌యాదవ్, పిట్లం పట్టణ అధ్యక్షుడు గుర్రపు బాలరాజ్, జుక్కల్ కాంగ్రెస్ నాయకులు సాయాగౌడ్, బిసిసంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రకృతి ఆధ్యాత్మిక స్వరూపమే నాగోబా జాతర..



**ప్రజాపక్షం/ఖానాపూర్:**ఖానాపూర్ నియోజకవర్గం ఇంద్ర వెల్లి మండలం కేస్లాపూర్ గ్రామంలోని నాగోబా ఆలయాన్ని బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ భుక్యా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ పవిత్ర నాగోబా జాతర సందర్భంగా ఆదివాసీకి శుభాకాంక్షలు తెలియ జేశారు.మెస్రం వంశస్థుల అత్యంత పవిత్రంగా పూజించే ఆదివాసీల ఆరాధ్య దైవమైన నాగోబా దేవుని జాతర ప్రకృతి ఆధ్యాత్మికత సామూహిక జీవన విలువలకు ప్రతీకగా నిలుస్తుంది,తరతరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదా యం ఆదివాసీ సంస్కృతి వైభవాన్ని చాటు తుందని నాగో బా జాతర ఐక్యత,సమాన త్వం,పర స్పర గౌరవ o వంటి విలువలను గుర్తు చేస్తుందని ప్రకృతితో సాన్నిహిత్యంగా జీవించే ఆదివాసి జీవన విధానం నేటి సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని నాగోబా జాతర ద్వారా ఆదివాసీ సంప్రదాయాలు,కళలు,ఆచారాలు మరింతగా వికసించ చాలని ఆకాంక్షించారు.నాగోబా దేవుని ఆశీస్సులతో ఖా నాపూర్ నియోజకవర్గ ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని కోరారు.తనతో పాటు స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## చింరాజ్‌పల్లిలో రైతులకు అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/నందిపేట్ :**నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలం చింరాజ్‌పల్లి రైతు వేదికలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రైనర్ ప్రేమలత రైతులకు వరిసాగులో ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ తడి పొడి విధానం ద్వారా యాజమాన్యం, నేరుగా వరి విత్తడం, భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం వంటి పద్ధతులను వివరించారు. నూతన సాగు పద్ధతులను అనుసరించడం వలన పెట్టుబడి తగ్గడమే కాకుండా, కూలీల ఖర్చు సుమారు ఎనిమిది వేల రూపాయల వరకు ఆదా అవుతుందని, సాగు సమయం తగ్గిపోతుందని పేర్కొన్నారు. అలాగే నీటి వినియోగాన్ని నియంత్రించుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, చీడపీడల నివారణ సులభతరం అవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏవో రాంబాబు, ఏఈవో విజయ్, గ్రామ సర్పంచ్ లావణ్య మురళి, ఉప సర్పంచ్ తూర్పు నరేందర్, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఏరియా మేనేజర్ సుస్మిత, కమ్యూనిటి ఫెసిలిటేటర్, రాజేశ్, మధు, జేసిఎఫ్ అన్వేష్, లీడ్ ఫార్మర్స్ పాల్గొన్నారు.

## తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి



**ప్రజాపక్షం / దాహేగాం/ కాగజ్ నగర్ :**భూమి ఉన్న ప్రతి రైతు ప్రభుత్వం అందించే పథకాల ప్రయోజనాలు పొందాలంటే తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ సూచించారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దాహేగాం మండలంలోని దాహేగాం, కొత్మీర్ రైతు వేదికల్లో మంగళవారం ఫార్మర్ రిజిస్ట్రేషన్‌పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రభుత్వం అందించే సబ్సిడీ పథకాలు, వివిధ రకాల లబ్ధిలు కేవలం రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకే వర్తిస్తాయని వివరించారు. వ్యవసాయ పరికరాలపై సబ్సిడీ పొందాలనుకునే రైతులు తమ సంబంధిత అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ లేదా అగ్రికల్చర్ ఆఫీసర్లను సంప్రదించి దరఖాస్తులు సమర్పించాలని ఆయన కోరారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ లేదా ఇతర వ్యవసాయ పథకాలపై ఎలాంటి సందేహాలు ఉన్నా నేరుగా వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని రైతులకు తెలిపారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా రైతులందరూ ఈ ప్రక్రియను పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు ఆదిత్య, లావణ్య, రైతులు పాల్గొన్నారు.

## బీర్నంది పాఠశాల విద్యార్థుల రంగవల్లులు..

**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్:**నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న నిర్మల్ ఉత్సవాలల్లో ఖానాపూర్ మండలం బీర్నంది జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థినిలు వేసిన రంగవల్లులు ఆకర్షనీయంగా నిలిచి అలరించాయి.నిర్మల్ ఉత్సవాల్లో బీర్నంది జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థినిలు జే.రిషిత,జే.ఉజ్వల లుముగ్గుల పోటీల్లో జిల్లా స్థాయి సెకండ్ బహుమతులు సాధించగా డీఈవో భోజన్న చేతుల మీదుగా విద్యార్థినిలు బహుమతులు అందుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థినిలను డీఈవో అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శివాలయం నిర్మాణానికి మాజీ సర్పంచ్ రూ. 60వేల విరాళం

**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామ శివారులో వెలిసిన పురాతన స్వయం భూ శివాలయ అభివృద్ధికి దాతలు ముందుకు వస్తున్నారు. ఆలయ నిర్మాణం కొనసాగుతున్న నేపథ్యంలో ఆలయ అభివృద్ధి కార్యక్రమం కోసం జాన్కంపేట్ గ్రామ మాజీ సర్పంచి ధారం రామలింగం ప్రసాద్, శకుంతల దంపతులు తమ ఉదారతను చాటుకున్నారు. మొక్కు బడిలో భాగంగా రూ. 60వేలు నగదును ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పు సురేష్‌కు వారు స్వయంగా అందచేశారు. అదేవిధంగా గ్రామానికి చెందిన ఉప్పు చిన్న సాయిలు దంపతులు రూ. 26వేల విరాళాన్ని నగదుగా అందచేశారు. ఈ సందర్భంగా ఆలయం తరపున వారిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లా ఆస్పత్రిని సందర్శించిన ప్రభుత్వ సలహాదారులు

**ప్రజాపక్షం/బోధన్:**బోధన్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిని మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సందర్శించారు. ఆస్పత్రిలో డయాలసిస్ సెంటర్ ను బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో కలిసి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పునః ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా ప్రాంగణంలో 50కోట్ల రూపాయల నిధులతో అమృత్ 2.0 వాటర్ సప్లై పనులకు, 18.70కోట్ల కల్వర్టుల రోడ్డు నేటి కాలువల పనులకు శంకు స్థాపన చేశారు. పట్టణంలోని శక్కర్ నగర్ రామ్‌లీలా మైదాన్, ఓల్డ్ టౌన్, ప్రెస్ కాలనీలో నూతన వాటర్ ట్యాంక్ ల నిర్మాణానికి శంకుస్థాపనచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా నాయకులు నాగేష్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ, మాజీ కౌన్సిలర్ శరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.